# పౌరుషానికి మారుపేరు



ఆంధ్రప్రదేశ్‌లో జన్మించిన స్వాతంత్రసమరయోధులలో ఒకరు అల్లూరి సీతారామరాజు. ఆయ న నేతృత్వంలో నేటి తూర్పుగోదావరి, విశాఖపట్నం జిల్లాలలో  అడవులలో అతివాద తరహాలో ఉద్యమం సాగింది.1897వ సంవత్సరంలో ఆయన జన్మించారు. చిన్నతనంలోనే సీతారామరాజు తండ్రి మరణించడంతో బంధువుల ఇళ్ళలో ఉంటూ చదువుకున్నారు కత్తియుద్ధం, కర్రసాము, గుర్రపుస్వారి వంటి విద్యలంటే ఆయనకు మక్కువ. వ్యాయామం అంటే ఇష్టపడేవారు.

యువకుడవుతున్న కొద్దీ సీతారామరాజులో ఆధ్యాత్మిక భావాలు పెరిగాయి. ధ్యానంలొ ఎక్కువ సమయం గడిపేవారు.
ధ్యానంకు ఎక్కువ సమయం కేటాయించేందుకు, ప్రశాంత జీవనం గడిపేందుకు 1917లొ సీతారారామరాజు కృష్ణదేవిపేట చేరారు. కృష్ణదేవిపేట ఆడవుల మధ్య ఉండే చిన్న పల్లెటూరు. అక్కడి గిరిజనులు ఆయనను అభిమానించారు. గౌరవించేవారు.
ఆ కాలంలో గుంటూరు జిల్లాలో పుల్లరి పన్నుకు వ్యతిరేకంగా పోరాడిన కన్నెగంటి హనుమంతును బ్రిటీష్‌వారు కాల్చిచంపిన ఘటన సీతారామరాజుకు ఆవేదన కలిగించింది. ఆవేశాన్ని రగిలించింది. అతివాద పద్ధతిలో స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొనాలని నిర్ణయించుకున్నారు.

ఆ కాలంలో గుంటూరు జిల్లాలో పుల్లరి పన్నుకు వ్యతిరేకంగా పోరాడిన కన్నెగంటి హనుమంతును బ్రిటీష్‌వారు కాల్చిచంపిన ఘటన సీతారామరాజుకు ఆవేదన కలిగించింది. ఆవేశాన్ని రగిలించింది. అతివాద పద్ధతిలో స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొనాలని నిర్ణయించుకున్నారు.  అప్పట్లో నర్సీపట్నం సమీప అటవీ ప్రాంతంలో గిరిజనులపై బ్రిటిష్ అధికారులు సాగించిన దమనకాండను ప్రత్యక్షంగా చూసిన అల్లూరి చివరకు గిరిజనుల సహకారంతోనే చిన్నపాటి సైన్యాన్ని సమకూర్చుకున్నారు.

బ్రిటిష్‌వారిపై పోరాడేందుకు కావలసిన ఆయుధాలు సమకూర్చుకునేందుకు పోలీస్‌స్టేషన్లపై దాడిచేసేవారు. సీతారామరాజు మన్యంలో సృష్టిస్తున్న అలజడి గ్రహించిన బ్రిటిష్ ప్రభుత్వం,   ఆయనను పట్టుకునేందుకు, ప్రత్యేక దళాలను రంగంలోకి దించింది. రూథర్‌ఫర్డ్ అనే ప్రత్యేక అధికారి నేతృత్వంలోని పోలీసు దళాలు చివరకు అల్లూరి సీతారామరాజును కాల్చిచంపాయి. 1924 మే 7వ తేదీ సీతారామరాజు మరణించారు. ఆయన మరణంతో గొప్ప యోధుడి కోల్పోయింది భారతదేశం.